క్లుప్తంగా

సహకరిస్తున్న దాతలు

ఉలవపాడు: అనారోగ్యంతో బాధపడుతున్న ఉలవపాడు వరిగచేను సంఘానికి చెందిన రెండేళ్ళ యశ్వంత్ అభినయ్ వైద్యానికి దాతలు సహకరిస్తున్నారు. సాక్షి పత్రికలో ఆయుషు పోయండి, చిన్నారికి పెద్దజబ్బు అనే కథనాలకు గత ఆరు రోజులుగా దాతలు స్పందిస్తున్నారు. శనివారం రూ. 29 వేలను దాతలు బ్యాంకు ఖాతాలో జమ చేశారు. బాలుడు తండ్రి మురళి కృతజ్ఞతలు తెలియచేశాడు.

సాక్షి ఎఫెక్ట్..

వైఎస్సార్ సీపీ సోషల్ మీడియా కమిటీ నియామకం

కందుకూరు: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కమిటీలు పార్టీ సోషల్ మీడియా విభాగం ఎంపిక చేసింది. నియోజకవర్గంలోని ఐదు మండలాల కమిటీ ప్రకటించారు. వీరిలో గుడ్లూరు మండల కన్వీనర్‌గా కుందూరు ప్రవీణ్‌రెడ్డి, కో కన్వీనర్లుగా చిత్తారు నాగరాజు, నరాల మధుసూదన్‌రెడ్డి, షేక్ అబ్దుల్‌రహీంలు నియమితులయ్యారు. అలాగే ఉలవపాడు మండల సోషల్ మీడియా కన్వీనర్‌గా కిరణ్‌కుమార్ కరేటి, కో కన్వీనర్‌లుగా దొడ్ల సురేంద్ర, కోవూరి చిరంజీవి, గంజి నరేంధర్, వల్లభనేని రవిరాజులును నియమించారు. అలాగే లింగసముద్రం మండల కన్వీనర్‌గా కొలవలపల్లి శ్రీకాంత్, కో కన్వీనర్‌లుగా కిలారి వెంకటసంతోష్, గంగోలు మణి, మారుపాకల హరిబాబు, గాడిపర్తి చంద్రశేఖర్‌లు, వలేటివారిపాలెం మండల కన్వీనర్‌గా బందెల మాల్యాద్రి, కోకన్వీనర్‌లుగా బచ్చు వెంగళరావు, అత్యాల చిననాగయ్య, గుత్తా ఆంజనేయులు, ఇరపని రమేష్‌బాబులు, కందుకూరు మండల కన్వీనర్‌గా తోకల మహేశ్, కోకన్వీనర్‌లుగా దొడ్డంరెడ్డి మదన్‌మోహన్ రెడ్డి, మేకల మధు, బక్కమంతుల శ్రీను, తొట్టెంపూడి పవన్‌కళ్యాణ్, క్రిష్టిపాటి అరుణ్‌రెడ్డి, కందుకూరు మున్సిపాలిటీ కన్వీనర్‌గా ఎస్‌కే జవహర్‌బాషాలు నియమితులయ్యారు.

నేటి నుంచి శివరాత్రి ఉత్సవాలు

సీఎస్‌పురం: ప్రముఖ పుణ్యక్షేత్రమైన మిట్టపాలెం నారాయణస్వామి వారి ఆలయంలో ఆదివారం నుంచి మహా శివరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి నర్రా నారాయణరెడ్డి, ఆలయ ట్రస్టుబోర్డు చైర్మన్ దుగ్గిరెడ్డి జయరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 18 న మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని స్వామి వారి 65 వ సప్తాహ్నిక మహోత్సవాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఉత్సవాలను జయప్రదం చేయాలని కోరారు.

దాతల సహకారం అభినందనీయం

హనుమంతునిపాడు: పాఠశాల అభివృద్ధికి దాతల చేయూత అభినందనీయమని హెచ్‌ఎం ఎస్.రమణయ్య, గ్రామ సర్పంచ్ పల్లపోలు రత్న అన్నారు. మహమ్మదపురం జిల్లా పరిషత్ స్కూల్లో 6 నుంచి 10వ తరగతి వరకు చదివిన కొత్తపల్లి గ్రామానికి చెందిన పూర్వ విద్యార్థి ప్రస్తుత ఎన్‌ఆర్‌ఐ గాయం రవీంద్రరెడ్డి పాఠశాలలో కళా ప్రాంగణానికి రూ 2.50 లక్షలు నిధులు సాయం చేశారు. దాతను శనివారం సత్కరించారు. ఎస్‌ఎంసీ చైర్మన్ పల్లపోలు శ్రీనివాసరెడ్డి, కమిటీ సభ్యులు శ్యామల సాంబిరెడ్డి, ఉపాధ్యాయులు డి. విజయ్ భాస్కరెడ్డి, బాలయ్య, ప్రసాదురెడ్డి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఇద్దరు విద్యార్థినులకు విద్యుదాఘాతం

కోనేరుసెంటర్: కృష్ణా యూనివర్సిటీలో పీజీ చదువుతున్న ఇద్దరు విద్యార్థినులు విద్యుత్ షాక్‌కు గురైన సంఘటన మచిలీపట్నంలో శనివారం చోటుచేసుకుంది. పల్నాడు జిల్లా పిడుగురాళ్లకు చెందిన పావని, కందుకూరుకు చెందిన మిర్చిలత కృష్ణా యూనివర్సిటీలో ఎంఎస్సీ చదువుతున్నారు. మచిలీపట్నంలోని ఓ భవనంలో రూమ్‌లో ఉంటున్నారు. శనివారం రూమ్ కిటికీలో ఉన్న తాళాన్ని అందుకునే క్రమంలో తాళం ముందుకు జరిగింది. దీంతో పక్కనే ఉన్న ఇనుప చువ్వతో తాళాన్ని తీసే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో భవనం సమీపంలో ఉన్న హైటెన్షన్ వైరు తీగకు ఇనుప చువ్వ అతి సమీపంగా రావటంతో కరెంట్ పాసైంది. దీంతో ఇద్దరికి కరెంట్ షాక్ తగిలి పడిపోయారు. స్థానికులు వారిని సర్వజన ఆస్పత్రికి తీసుకువెళ్లారు. మెరుగైన చికిత్స కోసం విజయవాడ ఆస్పత్రికి తరలించారు.

అభివృద్ధి, సంక్షేమానికి సమప్రాధాన్యం

- పేదల కుటుంబాల్లో ఆర్థిక భరోసా నింపుతున్న సంక్షేమ పథకాలు
- ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్


లబ్ధిదారులకు బుక్‌లెట్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్

పామూరు: ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేదల కుటుంబాల్లో ఆర్థిక భరోసా నింపుతున్నాయని ఎమ్మెల్యే, టీటీడీ పాలకమండలి సభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. మండలంలోని దూబగుంట్ల గ్రామ సచివాలయం పరిధిలోని తాతాయపల్లి, బుక్కాపురం గ్రామాల్లో శనివారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ నవరత్న పథకాల ద్వారా ప్రజలు పొందిన లబ్ధిని ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులకు వివరిస్తూ వారికి బుక్‌లెట్‌లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయంగా గడప గడపకూ మనప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. అర్హులై ఉండి ఎవ్వరికైనా ప్రభుత్వ పథకాలు రాకుంటే తమ దృష్టికి తేవాలని కోరారు. ఈ సందర్భంగా వరమ్మ అనే మహిళ నూతన పింఛన్ మంజూరు చేయించి ఆదుకోవాలని కోరగా వలంటీర్ల ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, అర్హత ఉంటే త్వరలో మంజూరవుతాయన్నారు. బుక్కాపురం గ్రామం నుంచి తాతాయపల్లె వరకు రోడ్డును అభివృద్ధి చేయించాలని కోరగా ఆయన సానుకూలంగా స్పందించారు. మౌలారెడ్డి మాట్లాడుతూ బల్క్‌మిల్క్ సెంటర్ల ఏర్పాటు, అమూల్‌సంస్థ పాలరేట్లను పెంచడంతో పశుపోషకులమైన తమకు ఆర్థిక భరోసా కలుగుతోందని ఎమ్మెల్యేకు చెప్పగా త్వరలో అన్ని సచివాలయాల పరిధిలో మిల్క్‌సెంటర్‌ల ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అభివృద్ధి, సంక్షేమానికి సమప్రాధాన్యం ఇస్తూ ఆదర్శంగా నిలిచారని ఎమ్మెల్యే బుర్రా అన్నారు. ముఖ్యంగా విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారన్నారు. వైఎస్సార్ జగనన్న లేవుట్‌లు వేసి అందరికీ సొంతింటి కలను సాకారం చేస్తున్న ఘనత కూడా ముఖ్యమంత్రికే దక్కిందన్నారు. గడప గడపకూ కార్యక్రమంలో మహిళలు ఎమ్మెల్యేకు అడుగడుగునా హారతులు, పూలతో స్వాగతం పలకాగా అక్కా చెల్లెమ్మల ఆనందం కోసం మీసేవకునిగా పనిచేసి రుణం తీర్చుకుంటానన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ గంగసాని లక్ష్మి, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగసాని హుసేన్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులు కల్లూరి రామిరెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ దరిశి రాము, సచివాలయ మండల కన్వీనర్ ఖాదర్‌బాషా, మండల మహిళాధ్యక్షురాలు జమీలా, యూత్ మండల అధ్యక్షుడు కందుల శ్రీను, సర్పంచ్ యం.గోవర్ధన రాధాక్రిష్ణ, దుగ్గిరెడ్డి వెంగళరెడ్డి, రామచంద్రారెడ్డి, తిరుపతిరెడ్డి, చిన్నపురెడ్డి, గోరంట్ల పెంచలయ్య, పిడతల వెంకటేశ్వర్లు, మునగల వెంకట సుబ్బారెడ్డి, మోరబోయిన శివన్నారాయణ, చింతం రాజేష్, మట్టి అంకబాబు, గోసు పెద్దశ్రీను, కందుల శివరామిరెడ్డి, ఉడుముల ప్రభాకర్, చెనికల శ్రీను, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, కే.రవి కిరణ్‌శర్మ, బారాషరీఫ్ పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కదిరి బాబూరావు

సీఎస్‌పురం: పేదల సంక్షేమం, ఆర్థికాభివృద్ధే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని వైఎస్సార్ సీపీ కావలి నియోజకవర్గ పరిశీలకులు, మాజీ ఎమ్మెల్యే కదిరి బాబూరావు అన్నారు. శీలంవారిపల్లిలోని కదిరి క్యాంపు కార్యాలయంలో శనివారం విలేకరులతో మాట్లాడారు. అన్ని వర్గాలను దృష్టిలో పెట్టుకుని రాజకీయ పార్టీలు, కులమతాలకు అతీతంగా ప్రతీ ఒక్కరికీ లబ్ధి చేకూరేలా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నవరత్న సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. వివాహం చేసుకున్న ముస్లింలకు వైఎస్సార్ షాదీ తోఫా, మిగిలిన వారికి కళ్యాణ మస్తు పథకం అమలు చేస్తూ రాష్ట్రం లోని అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలుస్తున్నారన్నారు. 2024లో తిరిగి ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కనిగిరి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఇర్ల వీరాంజనేయులు, మాజీ ఎంపీటీసీ ఎం. కాశిరెడ్డి, ఇర్ల వెంకటేశ్వర్లు, బోయళ్ల వెంకటరెడ్డి, నున్న నారాయణ, ఇర్ల మాల్యాద్రి, ఏడుకొండలు, వెంకటరమణ పాల్గొన్నారు.

కమ్యూనికేషన్ స్కిల్స్‌పై శిక్షణ


ఎమ్మెల్యే సమక్షంలో అగ్రిమెంట్ పత్రాన్ని తీసుకుంటున్న ప్రిన్సిపాల్

కందుకూరు అర్బన్: స్థానిక టీఆర్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఫైనల్ ఇయర్ విద్యార్థులకు ఉచితంగా కమ్యూనికేషన్ స్కిల్స్, సాఫ్ట్ స్కిల్స్ శిక్షణతో పాటు సర్టిఫికెట్ జాబ్ ప్లేస్మెంట్లు ఇవ్వడానికి స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో.. ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి సమక్షంలో ప్రిన్సిపాల్ రవికుమార్.. మ్యాజిక్ బస్సు, ఆల్‌స్టం కపెనీల స్పాన్సర్షిప్‌తో డిక్సన్ సొల్యూషన్, ఆర్కే కన్సల్టెన్సీ కంపెనీ ప్రతినిధులతో అగ్రిమెంట్ చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డి మాట్లాడుతూ నిరుద్యోగ యువతకి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు జాబ్ మేళా నిర్వహించినట్లు చెప్పారు.

అందమైన గ్రామాల నిర్మాణం సాధ్యం


భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్

పామూరు: అంతర్గత సీసీరోడ్లు, మెరుగైన పారిశుద్ధ్యంతో చూడచక్కని గ్రామాల నిర్మాణం సాధ్యమని ఎమ్మెల్యే, టీటీడీ పాలకమండలి సభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. పామూరు శీలంవారివీధిలో రూ.15 లక్షలతో సీసీరోడ్డు, డ్రైనేజీ పనులు, డి.వి.పాలెంలో రూ.35 లక్షల నిధులతో సీసీరోడ్డు, డ్రైనేజీ పనుల నిర్మాణాన్ని శనివారం ఎమ్మెల్యే బుర్రా ప్రారంభించి మాట్లాడారు. గ్రామాల్లో సీసీ రోడ్లు, సైడు కాల్వల నిర్మాణం, ఇంటింటికి కుళాయిలు, మరుగుదొడ్లు మొదలైన వసతుల కల్పన ద్వారా గ్రామాల రూపురేఖలు మారుతున్నాయన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గ్రామ, వార్డు సచివాలయాలు, వలంటర్ల వ్యవస్థ ద్వారా మహాత్మాగాంధీ కలలుగన్న గ్రామస్వరాజ్యం కలను సాకారం చేస్తున్నారన్నారు. వచ్చే ఏడాది ఆఖరునాటికి మండలంలోని 25 గ్రామ పంచాయతీల్లో ప్రాధాన్యతా క్రమంలో పనులు పూర్తవుతాయన్నారు. ఎంపీపీ గంగసాని లక్ష్మి, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగసాని హుసేన్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రషీద్, సర్పంచ్ రాగమ్మ, యాదాల వెంకట సాయికిరణ్, పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు కల్లూరి రామిరెడ్డి, షేక్ నాయబ్ రసూల్, ఏడుకొండలు, సచివాలయ మండల కన్వీనర్ ఖాదర్‌బాషా, పార్టీ మండల మహిళాధ్యక్షురాలు జమీలాబేగం, షేక్ అబ్దుల్, యాటా రాఘవేంద్ర, షబ్బీర్, బారాషరీఫ్, ఎంఏటీ నాయబ్ రసూల్, పఠాన్ మహబు పాల్గొన్నారు.

ఘనంగా దీన్‌దయాళ్ వర్ధంతి


చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

కందుకూరు: ఏకాత్మత మానవతా వాద సిద్ధాంత కర్త, అంత్యోదయ ప్రదాత, పండిత దీన్‌దయాళ్ ఉపాధ్యాయ వర్ధంతిని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. నాయకులు మాట్లాడుతూ స్వాతంత్ర్య ఫలాలు చిట్టచివరి వ్యక్తికి అందిన నాడే నిజమైన స్వాతంత్ర్యం వచ్చినట్లు అని చెప్పిన మహనీయుడు దీన్‌దయాళ్ ఉపాధ్యాయ అని కొనియాడారు. జొన్నాదుల రాఘవయ్య, జన్నాథం వైకుంఠం, మాల్యాద్రినాయుడు, చిన్నిపాండురంగయ్య, మువ్వల భూషయ్య, హరిబాబు, డాక్టర్ గౌరీశంకర్ శర్మ పాల్గొన్నారు.

చర్యలు తీసుకోండి

కనిగిరి రూరల్: ద్విచక్ర వాహన చోదకులతో పాదచారులకు, మహిళలకు, విద్యార్థినులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని బీసీ సంక్షేమ సంఘ నాయకులు శనివారం సీఐ బి. పాపారావుకు శనవారం వినతి పత్రం అందచేశారు. విపరీతమైన సౌండ్‌తో, రైజింగ్ చేస్తూ వెళ్లడం దారుణమన్నారు. చర్యలు తీసుకోవాలని విన్నమించారు.

జాతీయ లోక్ అదాలత్‌లో 889 కేసుల పరిష్కారం


మాట్లాడుతున్న జడ్జి భరత్ చంద్ర

కనిగిరి రూరల్: స్థానిక కోర్టు ఆవరణలో జరిగిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో శనివారం 889 కేసులు పరిష్కరించినట్లు జూనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ కె. భరత్ చంద్ర తెలిపారు. ఆయన మాట్లాడుతూ కక్షలు, కార్పణ్యాలకు పోకుండా రాజీ మార్గంలో వెళ్లాలన్నారు. చిన్న పొరపాట్లు, క్షణికావేశం కారణంగా జరిగే గొడవలు, మనస్పర్థలతో కేసులు పెట్టుకుని కోర్టుల చుట్టూ తిరిగి సమయాన్ని కోల్పోతూ వ్యయ, ప్రయాసలకు గురి కావవద్దని సూచించారు. సీఐ కె. పాపారావు, ఎస్సైలు, బార్ అసోసియేషన్ సభ్యులు, పారాలీగల్ వలంటీర్లు పాల్గొన్నారు.

1964 కేసుల పరిష్కారం

కందుకూరు: స్థానిక కోర్టులో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో మొత్తం 1964 కేసులు పరిష్కారమైనట్లు సీనియర్ సివిల్ జడ్జి ఎన్. విజయబాబు తెలిపారు. వీటిలో 28 సివిల్ కేసులు, 4 వివాహ సంబంధ కేసులు, క్రిమినల్ కేసులు 175, చోరీ కేసులు 6, పెట్టీ కేసులు 1750 ఉన్నట్లు తెలిపారు. ఆయన మాట్లాడుతూ రెండు బెంచ్‌లు ఏర్పాటు చేసి కేసులు పరిష్కరించినట్లు తెలిపారు. రాజీమార్గం ద్వారా కేసులను త్వరగా పరిష్కరించుకోవచ్చునని, ప్రజలు కోర్టులు, పోలీస్‌స్టేషన్‌ల చుట్టూ తిరగకుండా కేసులను పరిష్కరించుకోవాలని సూచించారు. అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి పూర్ణిమాదేవి, న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు వి శ్రీధర్‌నాయుడు న్యాయవాదులు బీవీ శేషయ్య, బి. వెంకటేశ్వర్లు, ఎస్.కె షంషుద్దీన్, ఎస్. పవన్‌కుమార్ పాల్గొన్నారు.

గంజాయి మొక్కలు పెంచుతున్న వ్యక్తి అరెస్ట్

సీఎస్‌పురం: గంజాయి మొక్కలు పెంచుతున్న వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు ఎస్సై పి. అనిల్ కుమార్ తెలిపారు. సీఎస్‌పురం పాముల కాలనీకి చెందిన నల్లగట్ల నారాయణ తన ఇంటి ఆవరణలో గంజాయి మొక్కలు పెంచుతున్నట్లు సమాచారం రావడంతో శనివారం నారాయణ ఇంటిని తనిఖీ చేసినట్లు ఎస్సై చెప్పారు. ఇంటి ఆవరణలో రెండు గంజాయి మొక్కలను గుర్తించినట్లు చెప్పారు. అరెస్ట్ చేసి కోర్టుకు తరలించగా జడ్జి రిమాండ్ విధించినట్లు తెలిపారు.

కంటైనర్ లారీని ఢీకొన్న కారు

టంగుటూరు: ముందు వెళుతున్న కంటైనర్ లారీని ప్రమాదవశాత్తు వెనుక వస్తున్న కారు ఢీకొనడంతో కారులో ఉన్న కుటుంబ సభ్యులు నలుగురికి తీవ్రగాయాలైన సంఘటన తూర్పునాయుడుపాలెం జాతీయ రహదారిపై శనివారం చోటుచేసుకుంది. మాలకొండ లక్ష్మీనర సింహస్వామిని దర్శించుకొని కారులో కుటుంబ సభ్యులు హైదరాబాద్‌కు బయలుదేరారు. మార్గమధ్యంలో తూర్పునాయుడుపాలెం జాతీయ రహదారిపై ముందుపోతున్న కంటైనర్ లారీని ఢీకొనగా కారు ముందు భాగం నుజునుజ్జు అయింది. దీంతో మాల కొండరెడ్డి, ఓబులమ్మ, లక్ష్మి, ఆదిలక్ష్మికి తీవ్ర రక్త గాయాలు కాగా ప్రైవేటు అంబులెన్సులో సంఘమిత్ర ఆసుపత్రికి తరలించారు. కారును క్రేన్ సహాయంతో తొలగించి, ట్రాఫిక్ అంతరాయం కలగకుండా జాతీయ రహదారి పోలీసు సిబ్బంది ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.

శునకాలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు

కందుకూరు అర్బన్: కుక్కలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయిస్తున్నట్లు కమిషనర్ ఎస్. మనోహర్ తెలిపారు. పట్టణంలో వీధి కుక్కల సంఖ్య పెరిగిపోవడంతో 33 ఊర కుక్కలను పట్టుకుని ఆపరేషన్ కోసం తిరుపతిలోని యానిమల్ కేర్ హాస్పిటల్‌కు తరలించారు. నాలుగు రోజుల తర్వాత తిరిగి పట్టణంలో వాటిని విడిచిపెడతామని కమిషనర్ తెలియజేశారు.

పత్తి మొక్కలు ధ్వంసం చేశారని ఫిర్యాదు

గుడ్లూరు: పొలంలో వేసిన పత్తి మొక్కలను అర్ధరాత్రి సమయంలో ట్రాక్టర్‌తో ధ్వంసం చేశారని అమ్మవారిపాలెం గ్రామానికి చెందిన బిజ్జం వెంకటేశ్వర్లు అనే రైతు శనివారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. గుడ్లూరుకు చెందిన నరాల రుక్మిణమ్మకు అమ్మవారిపాలెం గ్రామంలో 90 సెంట్ల పొలం ఉంది. దానికి అమ్మవారిపాలెం గ్రామానికి చెందిన బిజ్జం వెంకటేశ్వర్లుకు కౌలుకు ఇచ్చారు. దానిలో ఆయన పత్తి పంట వేశాడు. అయితే ఆ పొలం విషయంలో లక్ష్మీపురం గ్రామానికి చెందిన బూచి నాగేశ్వరరావుకు, రుక్మిణమ్మకు వివాదం ఉంది. దీంతో పంట వేశారనే కక్షతో నాగేశ్వరరావు శుక్రవారం రాత్రి ట్రాక్టరును తీసుకొని వచ్చి పొలాన్ని దున్ని పత్తి మొక్కలను ధ్వంసం చేశాడు. వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావుపై శనివారం ఫిర్యాదు చేశాడు.

నరసింహునికి నేడు ప్రత్యేక పూజలు

సింగరాయకొండ: పురాణ ప్రసిద్ధి చెందిన పాతసింగరాయకొండ శ్రీ వరాహ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో ఆదివారం ఉదయం 8 గంటలకు స్వాతి నక్షత్రం పర్వదినం సందర్భంగా స్వామి వారికి అష్టోత్తర కలశ స్థపనన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి పి. కృష్ణవేణి ఒక ప్రకటనలో తెలిపారు. స్వామి వారికి 108 కలశాలతో అభిషేకం జరుగుతాయని జయప్రదం చేయాలని కోరారు.

90 శాతం రాయితీతో డ్రిప్

హనుమంతునిపాడు: పండ్ల తోటల సాగు చేసే రైతులకు 90 శాతం రాయితీపై డ్రిప్, గిడ్డంగిలు, 40 శాతం రాయితీని పండ్ల తోటల సాగుకు ప్రభుత్వం ఇస్తుందని హార్టికల్చర్ అధికారి డి. సంధ్య అన్నారు. శనివారం హనుమంతునిపాడు, రెడ్డెంవారిపల్లిలో నిమ్మ, జామ, దానిమ్మ పంటలు పరిశీలించారు. ప్యాక్ హౌస్‌లు, కలెక్షన్ నిర్మాణాలు రాయితీతో నిర్మించుకోవచ్చన్నారు.